

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 247 | పేజీలు 10 | వెల 4/- | సోమవారం 25 ఆగష్టు 2025






### 50 ఏళ్ల సినీ ప్రస్థానానికి గోల్డ్ గౌరవం

## బాలయ్య బ్లేజింగ్ లెజెండ్

- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చిరస్థాయిగా!
- తెలుగు నటుడికి గ్లోబల్ గౌరవం.. గోల్డ్ ఎడిషన్‌లో బాలయ్య
- సినిమా.. సేవ.. స్ఫూర్తి... బాలయ్యకు వరల్డ్ క్లాస్ సల్యూట్
- ఎన్టీఆర్ వారసత్వానికి గోల్డెన్ గుర్తింపు
- సిల్వర్ స్క్రీన్ నుంచి గోల్డ్ పేజీకి బాలయ్య జయగాథ

లండన్ ప్రధాన కార్యాలయంగా కొనసాగుతున్న వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ – యూకే, యుఎస్ఎ, కెనడా, స్విట్జర్లాండ్, ఇండియా, యూఏఈ వంటి అనేక దేశాల్లో గుర్తింపు పొందిన సంస్థ. ఇప్పుడు తమ అత్యంత ప్రతిష్టాత్మక గోల్డ్ ఎడిషన్‌లో నందమూరి బాలకృష్ణ సినీ జీవితాన్ని చారిత్రకంగా లిఖించనుంది.

బాలకృష్ణ 50 ఏళ్లుగా హీరోగా పరిపూర్ణ సినీ ప్రయాణం కొనసాగిస్తూ, లెజెండరీ ఎన్టీఆర్ వారసత్వాన్ని గౌరవంగా మోస్తూ, తనదైన శైలి, పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో టాలీవుడ్‌కి విశిష్టతను తీసుకువచ్చారు. నటనలోని వివిధ కోణాలను సమర్థంగా ఆవిష్కరించిన బాలయ్య ఎన్నో సవాళ్లను ఎదుర్కొని విజయాల పరంపరను సృష్టించారు.

తాజాగా వచ్చిన భగవంత్ కేసరి వంటి సినిమాలు విమర్శకుల ప్రశంసలతో పాటు జాతీయ అవార్డులను గెలుచుకోవడం బాలకృష్ణ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది.


సినిమా రంగానికే కాకుండా, బాలకృష్ణ రాజకీయ నాయకుడిగా కూడా ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. హిందూపురం నుంచి హ్యాట్రిక్ విజయం సాధించి, అభివృద్ధి, సంక్షేమంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పారు. ఇక బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఆయన చేస్తున్న సామాజిక సేవలు ఎంతో మందికి జీవిత రేఖగా మారాయి.

ఈ విశేషాలను గుర్తించిన WBR సీఈఓ సంతోష్ శుక్లా, బాలకృష్ణ సినీ జీవితాన్ని "సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనం"గా అభివర్ణిస్తూ, ఈ గోల్డ్ ఎడిషన్ ద్వారా గౌరవిస్తున్నారు. బాలకృష్ణగారి జీవితవేళి – కల, కృషి, కమిట్‌మెంట్‌లకు నిలువెత్తు నిదర్శనం.

ఈ గౌరవాన్ని 30న హైదరాబాద్‌లో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో స్వయంగా WBR సీఈఓ బాలకృష్ణకి అందించనున్నారు.

### ఎరువుల సరఫరాలో

# అవకతవకలు సహించం




- బ్లాక్ మార్కెట్‌కు ఎరువులు మళ్లితే కఠిన చర్యలు తీసుకోండి
- విజిలెన్స్ నిఘా పెంచి ఆకస్మిక తనిఖీలు చేయండి
- ప్రైవేట్ డీలర్ల కన్నా మార్క్‌ఫెడ్‌కి ప్రాధాన్యం ఇవ్వండి
- దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖదే
- రైతులకు పూర్తి స్థాయి సమాచారం అందేలా చర్యలు తీసుకోండి
- యూరియా దుర్వినియోగాన్ని కఠినంగా అడ్డుకోండి
- ఐఎంఎఫ్ఎస్ పోర్టల్లో రియల్ టైమ్ డేటా తప్పనిసరి
- రైతులు నిల్వల కోసం ఎదురుచూడకుండా ముందస్తు ప్లానింగ్ చేయండి
- జిల్లాల వారీగా ఎరువులు, యూరియా లభ్యతపై సీఎం ఆరా
- సీఎస్, డీజీపీ, విజిలెన్స్, వ్యవసాయశాఖ అధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్

రైతులు ఎరువుల కోసం ఎదురుచూడకూడదు.. అవసరమైన ఎరువులు సమయానికి అందుబాటులో ఉండేలా చూడండి" అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎరువుల లభ్యత, సరఫరాలో ఎక్కడ తేడా కనిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, బ్లాక్ మార్కెట్, దుర్వినియోగాన్ని అరికట్టేందుకు విజిలెన్స్ దళాలు అప్రమత్తంగా ఉండాలి.

– సీఎం చంద్రబాబు నాయుడు

### సీఎం చంద్రబాబు నేటి పర్యటన వివరాలు

11.45 గంటలకు సచివాలయానికి వెళ్తారు

11.50 గంటలకు ఐఐటీ-ఎన్ఐటీ ర్యాంకర్లు, సోషల్ వెల్ఫేర్ శాఖపై సమీక్ష నిర్వహిస్తారు.

03.00 గంటలకు ఆరోగ్యశాఖపై సమీక్షిస్తారు.

05.45 గంటలకు ఇరిగేషన్ శాఖ, HNSSపై రివ్యూ చేస్తారు.

06.30 గంటలకు నివాసానికి చేరుకుంటారు.

## పోలవరం ముంచింది జగన్

### - పూర్తి చేసేది చంద్రబాబు!

- 5 ఏళ్ల వైఫల్యాన్ని 14 నెలల్లో తిరగరాసిన చంద్రబాబు ప్రభుత్వం
- జగన్ రివర్స్ టెండరింగ్... టీడీపీ రియల్ ప్రోగ్రెస్!
- వేగంగా నూతన డయాఫ్రంవాల్ నిర్మాణం
- పోలవరంపై చర్చకు సిద్ధం... కానీ నిజాలు ముందుంచాలి!
- మంత్రి అనగాని సత్యప్రసాద్



## ప్రజాస్వామ్య పరిరక్షణకు సురవరం పోరాడారు

- సీఎం చంద్రబాబు నాయుడు


- మఖ్దూం భవన్‌లో కమ్యూనిస్టు నాయకుడికి సీఎం ఘన నివాళి
- సుదీర్ఘ రాజకీయ అనుబంధాన్ని గుర్తు చేసిన సీఎం
- సుధాకర్ రెడ్డి పోరాటాల పట్ల వ్యక్తిగత మమకారాన్ని పంచుకున్న చంద్రబాబు
- సీపీఐతో పాటు తెలుగు ప్రజలకు తీరని లోటుగా అభివర్ణన
- ఆయన సేవలు నా జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని వ్యాఖ్య
- సుధాకర్ రెడ్డి భౌతిక ఖాయానికి ఏపీ సీఎం నివాళులు

హైదరాబాద్, ఆగస్ట్ 24 :- ప్రజాస్వామ్య పరిరక్షణకోసం సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి పోరాడారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం, దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. హిమాయత్ నగర్‌లోని సీపీఐ ప్రధాన కార్యాలయం మఖ్దూం భవన్‌లో సుధాకర్ రెడ్డి భౌతిక ఖాయానికి చంద్రబాబు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డితో ఉన్న రాజకీయ సంబంధాలను గురించి నేతలతో పంచుకున్నారు. అనంతరం మాట్లాడుతూ....'సురవరంతో నాకు సుధీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. సుధాకర్ రెడ్డి, నేను కలిసి ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాం. నిత్యం ప్రజాహితం కోసం ఆయనతో కలిసి పోరాడాము. ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజలకు సేవలందించారు. సుధాకర్ రెడ్డి నేన్ను ప్రత్యేకంగా అభిమానించేవారు. నేను చేసే పనుల్ని, కార్యక్రమాల్ని అభినందించి ప్రోత్సహించేవారు. ఆయన సేవల్నీ, పోరాటాలను నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. సుధాకర్ రెడ్డి చనిపోయినా పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారు. సుధాకర్ రెడ్డి మరణం సీపీఐతో పాటు, తెలుగు వారికి తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఎరువుల సరఫరాలో

# అవకతవకలు సహించం

- బ్లాక్ మార్కెట్‌కు ఎరువులు మళ్లితే కఠిన చర్యలు తీసుకోండి
- విజిలెన్స్ నిఘా పెంచి ఆకస్మిక తనిఖీలు చేయండి
- ప్రైవేట్ డీలర్ల కన్నా మార్క్‌ఫెడ్‌కి ప్రాధాన్యం ఇవ్వండి
- దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖదే
- రైతులకు పూర్తి స్థాయి సమాచారం అందేలా చర్యలు తీసుకోండి
- యూరియా దుర్వినియోగాన్ని కఠినంగా అడ్డుకోండి
- ఐఎంఎఫ్ఎస్ పోర్టల్లో రియల్ టైమ్ డేటా తప్పనిసరి
- రైతులు నిల్వల కోసం ఎదురుచూడకుండా ముందస్తు ప్లానింగ్ చేయండి
- జిల్లాల వారీగా ఎరువులు, యూరియా లభ్యతపై సీఎం ఆరా
- సీఎస్, డీజీపీ, విజిలెన్స్, వ్యవసాయ అధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్



**అమరావతి, ఆగష్టు 24(ఎల్లో సింగం):** ఎరువుల సరఫరా విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎరువుల లభ్యత, సరఫరాపై సీఎం చంద్రబాబు ఆదివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎస్, డీజీపీ, ఇంటెలిజెన్స్, వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులతో సీఎం సమీక్షించారు. జిల్లాల వారీగా ఎరువుల లభ్యత ఏ విధంగా ఉంది, సరఫరా ఎలా జరుగుతోందనే అంశంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లాల్లో ఉన్న పరిస్థితిని అధికారులు వివరించారు. అవసరానికి తగ్గట్టుగానే ఎరువులు, యూరియాను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మార్క్ ఫెడ్ ద్వారా ఎంతమేర ఎరువులను సరఫరా చేస్తున్నారని చంద్రబాబు అడిగారు. ప్రైవేట్ డీలర్లకు ఎరువుల కేటాయింపు తగ్గించి మార్క్ ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్క్ ఫెడ్ ద్వారా దాదాపు 70 శాతం మేర ఎరువులు రైతులకు సరఫరా అయ్యేలా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని ఆదేశించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు. భారీ స్థాయిలో విజిలెన్స్ తనిఖీలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో పాటు యూరియా, ఎరువుల స్టాక్ కూడా చెక్ చేయాలని విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు. అలాగే వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా కట్టడి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఎరువుల సక్రమ వినియోగంపై రైతుల్లో అవగాహన పెంచాలని సీఎం సూచించారు. ఇదే సందర్భంలో ఎరువులు, యూరియా సరఫరా విషయంలో జరిగే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం సూచించారు. పొరపాట్లు ఉంటే సరి చేసుకోవాలని... అదే సమయంలో ఎవరైనా ఫేక్ ప్రచారాలు చేస్తుంటే.. అలాంటి వారిని పసిగట్టి... తగు రీతిన సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎరువులు, యూరియా లభ్యత విషయంలో రైతులకు పూర్తి స్థాయి సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి చెప్పారు.

### సమన్వయం చేసుకోవాలి...

స్థానిక అధికారులతో... జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు నిత్యం సమన్వయం చేసుకుంటూ పని చేయాలని చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమలు, రవాణా, విజిలెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు సమన్వయంతో రోజువారీ పరిశీలన బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్కడైనా సమస్య వస్తే స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలిస్తే కేసులు నమోదు చేయడానికి ఎక్కడా వెనుకాడొద్దని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ధరలు పెంచి ఎరువుల అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎరువులను పక్కదారి పట్టించారని నిర్ధారణైతే... సదరు డీలర్ల లైసెన్సులు కూడా రద్దు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఐఎంఎఫ్ఎస్ పోర్టల్లో సమాచారం అప్డేట్ ఏ మేరకు అవుతుందని ఆరా తీసిన సీఎం...ఐఎంఎఫ్ఎస్ పోర్టల్ లో రియల్ టైమ్ ప్రాతిపదికన సమాచారం అప్డేట్ కావడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. సాకులు చెప్పకుండా.. పోర్టల్లో సమాచారం నిరంతరం అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అత్యధికంగా ఎరువులు అమ్ముతున్న రిటైలర్లు... తరచుగా కొనుగోలు చేస్తున్న వారు ఎవరైనా ఉన్నట్టు గుర్తిస్తే... అలాంటి వారి విషయంలో వెంటనే దర్యాప్తు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల వద్ద సరిపడా నిల్వలు ఉండేలా చూసుకోవాని అధికారులను ఆదేశించారు. బయట ప్రైవేట్ డీలర్ల కంటే.. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఎరువుల సరఫరా ఎక్కువగా జరిగేలా చూడాలన్నారు. రిటైల్ కేంద్రాల వద్ద కానీ.. పీఏసీఎస్ ల వద్ద కానీ యూరియా, ఎరువుల కోసం రైతులు పడిగాపులు పడే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చెప్పారు.

# పోలవరం ముంచింది జగన్

### - పూర్తి చేసేది చంద్రబాబే!

- ❑ 5 ఏళ్ల వైఫల్యాన్ని 14 నెలల్లో తిరగరాసిన చంద్రబాబు ప్రభుత్వం
- ❑ జగన్ రివర్స్ టెండరింగ్... టీడీపీ రియల్ ప్రోగ్రెస్!
- ❑ వేగంగా నూతన డయాఫ్రంవాల్ నిర్మాణం
- ❑ పోలవరంపై చర్చకు సిద్ధం... కానీ నిజాలు ముందుంచాలి!
- ❑ రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి, ఆగష్టు 24(ఎల్లో సింగం):** పోలవరం ప్రాజెక్ట్ పై సీఎం చంద్రబాబు చర్చకు వస్తారా అంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు సవాల్ విసరడం చూస్తే నవ్వొస్తుంది. అసలు ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏ పని చేయకుండా వైసీపీ నేతలు సవాళ్లు విసరడం చూసి జనాలు నవ్వుకుంటున్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్ట్ ను వరదల్లో ముంచేశారు. రివర్స్ టెండరింగ్ అంటూ డయాఫ్రంవాల్ ను విధ్వంసం చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రూపాయి కూడా పోలవరం నిర్వాసితులకైనా, పునరావాసానికైనా ఖర్చు చేశారా? ఐదేళ్ల పాలనలో 3.40 శాతం పనులు కూడా చేయలేదు. బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. అసలు పోలవరం ప్రాజెక్ట్ నాకు అర్థం కావడం లేదు, ఎప్పుడు పూర్తవుతుందో కూడా చెప్పలేను అంటూ అంబటి చెప్పిన మాటలు మరిచిపోయినట్టు ఉన్నారు. జగన్ హయాంలో 26 నెలలపాటు జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబు రాష్ట్రంలో ఒక్క సాగునీటి ప్రాజెక్ట్‌నైనా సందర్శించి వేగంగా నిర్మించేందుకు చర్యలు తీసుకోలేదు. తన రాజకీయ జీవితంలో ఏదోఒకసారి మంత్రి పదవి అనుభవించి అపరజ్ఞానిలా అంబటి ఫీలవుతున్నారు. అసలు రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ ను మీరు నిర్మించారో చర్చకు సిద్ధమా? అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 33 మంది చనిపోయారు, గుండ్లకమ్మ, పులిచింతల, ఎర్రకాలువ ఇలా అనేక ప్రాజెక్టుల గేట్లు జగన్ రెడ్డి అసమర్ధ పాలనలో కొట్టుకుపోయాయి. దమ్ముంటే వీటిపై చర్చకు వస్తారా? రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల



నిర్వహణను ఐదేళ్లు గాలికొదిలేసి దోపిడీలు, కుంభకోణాలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలవరం పనులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ముడుసార్లు పోలవరం ప్రాజెక్ట్ ను సందర్శించి నిర్వాసితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేంద్రం నుండి రూ.12,157 కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం సాధించాం. రూ.990 కోట్లతో చేపట్టిన నూతన డయాఫ్రం వాల్ నిర్మాణం 500 మీటర్లు పూర్తయింది. ఎడమ కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయి. నిర్వాసితులకు ఆరేళ్ల తర్వాత పరిహారం సొమ్ము రూ.1000 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం. ఆరు ప్యాకేజీల కింద రూ.450 కోట్ల విలువలైన పనులకు శ్రీకారం చుట్టాం. రాష్ట్ర బడ్జెట్ లో పోలవరం ప్రాజెక్ట్ రూ.6,705 కోట్లు కేటాయించాం. ఇప్పటివరకు పోలవరం పనులు 80 శాతం పూర్తయ్యాయి. ఈ 14 నెలల్లోనే 6 శాతం పనులు విజయవంతంగా పూర్తి చేశాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. మీలా పోలవరంపై ఐదు సార్లు అప్పుడు పూర్తవుతుంది, ఇప్పుడు పూర్తిచేస్తామని అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం లేదు. చెప్పిన టైం ప్రకారం ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగు నీరు అందిస్తాం. అది మా నాయకుడి విజన్. నిజంగా దమ్ముంటే అంబటి రాంబాబు పోలవరంపై చర్చకు రావాలి. మేము చర్చకు సిద్ధంగానే ఉన్నాం. అసలు పోలవరం ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత, నైతికత వైసీపీ నాయకులకు లేదు.

# సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్

- కూటమి ప్రభుత్వంలో సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- కూటమి ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించిన మంత్రి దుర్గేష్
- 59 మందికి రూ.29.72 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ
- ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి క్రింద 294 మందికి రూ. 2.44 కోట్ల లబ్ధి

నిడదవోలు: ఎల్లోసింగం ప్రతినిధి

కూటమి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమం, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు, నిడదవోలు సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై మాట్లాడారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమపాళ్లలో అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. నిడదవోలు నియోజక వర్గంలో 59 మందికి రూ. 29.72 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాల పంపిణీ:మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడిన 59 మందికి రూ. 29,72,186 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా అందించారు. అందులో 58 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఒకరికి రూ. 2 లక్షల విలువైన ఎల్ వోసీ పత్రాన్ని అందించామన్నారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి క్రింద 294 మందికి రూ. 2,44,46,779 లబ్ధి చేకూర్చామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఆపన్నులకు హస్తం అందించేందుకు కూటమి ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా నిరంతరం ఆర్థికసాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు మంత్రి దుర్గేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఇంత పెద్ద మొత్తంలో సీఎం సహాయనిధి నుండి లబ్ధి జరిగిన దాఖలాలు లేవన్నారు. ప్రజలకు ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడానికి వైసీపీకి మనసెలా వస్తుందని ప్రశ్నించారు. వైసీపీకి ప్రజల మద్దతు లేకపోయినా, ప్రతిపక్షానికి సరిపడా శాసనసభ్యులు లేకున్నా అవాకులు చవాకులు పేలడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న అనంతరం బాధిత లబ్ధిదారులు సీఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రి కందుల దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల పెన్షన్ల తొలగింపులో అర్హులెవరూ ఆందోళన చెందవద్దు పెద్దఎత్తున దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని మంత్రి దుర్గేష్ ఖండించారు. కుల, మత, పార్టీ, ప్రాంత, వర్గాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శక విధానంలో సంతృప్త స్థాయిలో పెన్షన్లు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఒకవేళ పొరపాటున అర్హులెవరికైనా పెన్షన్ తొలగిస్తే మళ్లీ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ విషయంలో అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. కొందరు ఎలాంటి వైకల్యం లేకుండా అన్ని విధాలా పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండికూడా పెన్షన్ పొందుతున్నట్లుపరిశీలనలో తేలిందన్నారు. వారికి చెక్ పెడతామన్నారు. 25 నుండి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఆగస్టు 25 నుండి ప్రజలకు క్యూఆర్ కోడ్ తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ కార్డులు గతంలో మాదిరి పెద్ద పుస్తకాల్లా కాకుండా ఏటీఎం కార్డు తరహాలో రాజముద్రతో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కార్యక్రమంగా నిడదవోలు నుండి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.వరదలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు అర్థం పర్థం లేనివి రాష్ట్రంలో హుద్ హుద్, తిత్లీ తదితర తుఫాన్ లు, విజయవాడ బుడమేరుకు భారీ వరదలు వచ్చిన సమయంలో సమర్థవంతంగా ఎదుర్కునే నాయకత్వం చంద్రబాబునాయుడు రూపంలో ఏపీలో ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. రాజధాని అమరావతి వరదలకు మునిగిందంటూ వైసీపీ నేతలు అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మునిగిపోయింది రాజధాని కాదు నవరత్నాల పార్టీ అని ఎద్దేవా చేశారు. ఒకవేళ ఆ పరిస్థితి వస్తే ఎదుర్కునే సమర్థవంతమైన నాయకత్వం ఏపీకి ఉందని స్పష్టం చేశారు.

**సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్**

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా ఒక్కో హామీని నెరవేరుస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పథకంపై బురదజల్లడానికే వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారే తప్ప ఏనాడైనా ఉచిత బస్సు పథకం అమలు చేయాలని ఆలోచించిరా అని మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నించారు. ఉచిత బస్సు ప్రయాణం 5 కేటగిరి బస్సులకే వర్తింపజేయడంపై స్పష్టతనిచ్చారు. ఎక్కువ మంది మహిళలకు ఉపయోగపడే బస్సుల్లోనే పథకం అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే దీపం-2 పథకం ద్వారా రెండు విడతల్లో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు. కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి



అమ్మఒడి ఇస్తామని మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు. కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని2019లో చెప్పిన వైసీపీ కుటుంబంలో ఒక్కరికే పరిమితం చేసిన మాట వాస్తవం కాదా అని మంత్రి దుర్గేష్ వైసీపీని నిలదీశారు. ప్రజలను దారుణంగా మోసం చేసిన పార్టీ వైసీపీ అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం క్రింద కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి లబ్ధి చేకూర్చామని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కలిసి పెట్టుబడి సాయం క్రింద అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ యోజన ద్వారా ఆర్థికసాయం అందజేయడంపై రైతులంతా సంతోషంగా ఉన్నారని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థికభారం పడుతున్నప్పటికీ అన్నదాతకు ఇచ్చిన మాట నెరవేర్చేందుకు పథకం అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో రైతులను తగ్గించేందుకు, డబ్బులు తగ్గించేందుకు కులాన్ని ప్రాతిపదికన తీసుకున్నారని ఆరోపించారు.కుల మతాలకతీతంగా అర్హులైన ప్రతి రైతన్నకు ఆర్థికసాయం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంలో ఏపీలో పర్యాటక రంగ అభివృద్ధి జరుగుతుందన్నారు. పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని తెలిపారు. స్వంత డబ్బులతో వరలక్ష్మీ వ్రతానికి మహిళలకు చీరలిచ్చే సత్సంప్రదాయానికి పిఠాపురం నియోజకవర్గంలో బాటలు వేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రజానీకం తరపున మంత్రి దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు. చీరె, సారెలతో వరలక్ష్మీ వ్రతాన్ని అద్భుతంగా నిర్వహించుకునేలా చేసిన డిప్యూటీ సీఎంకు మహిళాలోకం ధన్యవాదాలు తెలిపిందని గుర్తుచేశారు.

**అభివృద్ధి పథంలో నిడదవోలు**

నిడదవోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎమ్మెల్యేగా, మంత్రిగా సంపూర్ణ కృషి చేస్తున్నానన్నారు.రాష్ట్రస్థాయిలో ఏ కార్యక్రమం మొదలుపెట్టినా తొలుత నిడదవోలులో అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నానన్నారు. రోడ్ల విషయంలో టెండర్లు ఖరారు అయ్యేందుకు ఆలస్యం అయిందని చెబుతూ రెండు మూడు రోజుల్లో ప్రక్కిలంక రోడ్డుకు టెండర్ ఖరారు అవుతుందన్నారు. అదే విధంగా కానూరు నుండి నిడదవోలుకు సిమెంట్ రోడ్డు వేయనున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం సీసీ రోడ్లు వేసి లింక్ రోడ్ల పూర్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో నిడదవోలు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధికి నిధులు తీసుకొస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు.

## చేతులకు నల్ల సంకెళ్ళ వేసికొని జిందాల్ బాధితులు నిరసన

- ప్రభుత్వాన్ని అధికారులను పెద్దలను కొనేసాం అన్న జిందాల్ యాజమాన్యం చేస్తున్న ప్రచారం నిజమేనా .
- ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్



శృంగవరపుకోట ఆగస్టు 24ఎల్లోసింగం ప్రతినిధి

ప్రభుత్వ పెద్దలను అధికారులను స్థానిక పెద్దలను కొనేసాం అన్న జిందాల్ యాజమాన్యం చేస్తున్న ప్రసారం నిజమే నెమో అన్న అనుమానం సర్వత్రా కలుగుతుందని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని దొడ్డ బొడ్డవరలో అదివారం నిరసన వ్యక్తం చేసిన జిందాల్ నిర్వాసితులను ఉద్దేశించి జగన్ మాట్లాడుతూ 64 రోజులుగా జిందాల్కు భూములిచ్చి నష్టపోయిన రైతాంగం ఆందోళన నిర్వహిస్తున్న ఎవరూ పట్టించుకోకపోవడం , జిందాల్ కొమ్ము కాయడం చూస్తుంటే న్యాయం చేయవలసిన ప్రభుత్వం,పెద్దలు,అధికారులు జిందాలకి వస్తాస్ పలకడం సిగ్గుచేటు అన్నారు కంపెనీ కడతామని తీసుకున్న భూములను పారిశ్రామిక రియల్ ఎస్టేట్ కు కోట్ల వ్యాపారంచేసేందుకు సిద్ధపడుతుంటే బాధితుల తరఫున ఒక్కరు మాట్లాడకపోవడం విచారకరమన్నారు , కంపెనీ కడితే మా జీవితాలు బాగుపడతాయని భూములు ఇచ్చి ఒక తరం మోసపోయింది కంపెనీ కడతామని తీసుకున్న భూములను పారిశ్రామిక రియల్ ఎస్టేట్ కు కోట్ల వ్యాపారంచేసేందుకు సిద్ధపడుతుంటే బాధితుల తరఫున ఒక్కరు మాట్లాడకపోవడం విచారకరమన్నారు , కంపెనీ కడితే మా జీవితాలు బాగుపడతాయని భూములు ఇచ్చి ఒక తరం మోసపోయింది అన్నారు కంపెనీ కోసం భూములు తీసుకున్నప్పుడు ఉద్యోగం తో పాటు భూమి విలువకు సరిపడా వాటా షేర్లు ఇస్తామని చెప్పి నమ్మించి భూములు తీసుకొని నేడు నిర్వాహస్తులను పట్టించుకోకుండా కోట్ల వ్యాపారానికి సిద్ధపడటం సిగ్గుచేటు అన్నారు 64 రోజులుగా ఎవరు నిర్వాసులను పట్టించుకోకపోవడంతో తమకు తామే రెండు చేతులకు నల్ల సంకెళ్లు వేసుకొని నిరసన చేయవలసి ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతితులు సర్వం కోల్పోయిన దళిత గిరిజనులను పట్టించుకోవాలని జగన్ డిమాండ్ చేశారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్



విజయనగరం,ఆగస్ట్ 24 :- ఎల్లోసింగం ప్రతినిధి

ఈ నెల 25వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని, కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## స్త్రీశక్తి ఉచిత బస్సు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల:ఎల్లోసింగం ప్రతినిధి

సూపర్ సిక్స్ పథకాలు అమలు.. మరోపక్క మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని చూసి వైసీపీ పార్టీకి బుగులు రేగుతుందని, ఆడబిడ్డల ఆశీర్వాదంతో సీఎం చంద్రబాబు మరింత అద్భుతమైన పాలన అందిస్తారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు. శింగనమల మండల కేంద్రంలో సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణంపై స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహించారు. శింగనమల మండల కేంద్రానికి బస్సులో మహిళలుతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రయాణించారు.అనంతరం మహనీయులు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి మహిళలుతో కలిసి పూల మాల వేసి, నివాళు లర్పించారు. ఆ తర్వాత స్త్రీశక్తి విజయోత్సవ సభకు హాజరైనారు. ఈ సభలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు మాట్లాడుతూ ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో మహిళలకు బలోపేతం చేస్తుందని, వారిని ఆర్థికంగా నిలపడమే లక్ష్యంతో ముందుకు పోతుందన్నారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ అన్ని విధాలుగా తోడుగా నిలుస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,విద్యాఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కి నియోజకవర్గ మహిళల తరపున ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కృతజ్ఞతలు తెలిపారు.
"ఉచితంగా బస్సులో" వెళ్లి తమ పిల్లలను బడిలో చేర్పించి "తల్లికి వందనం" డబ్బులు అందుకొని తిరిగి అదే బస్సులో ఇంటికి వెళ్లి " ఉచితంగా అందుకున్న గ్యాస్ సిలిండర్" ద్వారా మంచి ఒంటలను గ్యాస్ సిలిండర్" ద్వారా మంచి ఒంటలను చేసుకొని తినవచ్చు తెలిపారు.ఉచితంగా అందుకున్న గ్యాస్ సిలిండర్" ద్వారా మంచి ఒంటలను చేసుకొని తినవచ్చు తెలిపారు.ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తుంటే వైసిపి ప్రతి పనికి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. 4 వేలు, 6 వేలు, 15 వేలు గా పెన్షన్ పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తల్లికి వందనం కింద చదువుతున్న పిల్లలందరికీ ఆర్థిక సహాయం, దీపం పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అమలుతో వైసీపీ పార్టీ ఖాళీ అవుతోందని భయాందోళనతో ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. వెరిఫికేషన్లో అర్హత ఉన్న పెన్షన్లను మళ్లీ తిరిగి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న సుపరిపాలనతో ప్రతి వర్గం




సంతోషంగా ఉందని, ఇది జీర్ణించుకోలేక వైసీపీ పార్టీ నాయకులు ప్రజలకు మభ్యపెట్టె కార్యక్రమాలు చేస్తున్నారని, అటువంటి కార్యక్రమాలను ప్రజలు ఎవరు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ మహిళలు,ఆరు మండలాల కన్వీనర్లు,రాష్ట్ర మరియు జిల్లా స్థాయి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ విద్యార్థికి ఆర్థిక సహాయం

### 25 వేల రూపాయల నగదును విద్యార్థికి అందించిన ఎమ్మెల్యే కోళ్ల
### విద్యాభ్యాసం పూర్తి అయ్యేవరకు హార్దిక భరోసా కల్పించిన ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపు కోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 24 :-

శృంగవరపుకోట నియోజకవర్గ ఎల్ కోట మండలానికి చెందిన లక్కవరపుకోట గ్రామానికి చెందిన కర్ణం రెడ్డి యశ్వంత్ అనే యువకుడు చదువులో రాణిస్తూ ఆర్థిక ఇబ్బందులు వలన చదువు కొనసాగించడానికి ఇబ్బందిగా ఉందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కొల్లాల లలిత కుమారి,ని సంప్రదించగా ఆదివారం ఎల్ కోట మండల కేంద్రంలో గల టిడిపి క్యాంప్ కార్యాలయంలో విద్యార్థి తండ్రి కన్నం రెడ్డి శ్రీనివాస్ మరియు కుమారుడు యశ్వంత్ కు తక్షణ సహాయం కింద తన సొంత నిధులు 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ బీటెక్ విద్యార్థి యశ్వంత్ విద్యలో రాణిస్తూ ఆర్థిక కారణాలవల్ల చదువు కొనసాగింపుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పి4 లో భాగంగా విద్యార్థి యశ్వంత్ చదువు బాధ్యత తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కోళ్ల ప్రకటించారు ఎమ్మెల్యే తన కుమారుడు విద్య అభ్యాసానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తానని ఆర్థిక భరోసా కల్పించడంతో తమ కుటుంబీకలం ఎమ్మెల్యే కోళ్ల కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు



ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాం ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మాజీ జేడ్పిటీసీ కరేడ్ల ఈశ్వరరావు,కోటాన విజయ్ కుమార్, కోటి మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాలకు

## మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ సొసైటీ జాతీయ సేవా పురస్కారం..

### (రావులపాలెంలో అతిథులచే ప్రధానం)

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి.....

డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెంది న మదర్ థెరిస్సా ఎడ్యు కేషనల్ సొసైటీ జాతీయ సేవా పురస్కారం-2025 విశాఖ నగరానికి చెంది న సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాల హేమసుంద రరావు ఆదివారం రావులపాలెంలోని సీఎస్ఆర్ ఫంక్షన్ హా లులో జరిగిన అవా ర్డుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథులచే అందుకున్నారు.వివిధ రంగాలలో సమాజానికి సేవలు అందిస్తున్న సేవాపరుల ను గుర్తించి మదర్ థెరి స్సా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ సేవా పురస్కారం-2025 లను ఆ సంస్థ అధ్యక్షు డు డా,దిడ్ల కిషోర్ ఆధ్వ ర్యంలో ప్రముఖులచే ప్రధానం చేశారు.అందు లో భాగంగా డా.నేమాల విశాఖ జిల్లాలో పాత్రికే యునిగా గత మూడు దశాబ్దాలకు పైగా సమా జానికి అందిస్తున్న ని స్వార్థ సేవలను గుర్తించి మదర్ థెరిస్సా ఎడ్యుకే షనల్ సొసైటీ జాతీయ సేవా పురస్కారం-2025 ప్రధానం చేసినట్లు డా.ది డ్ల కిషోర్ తెలిపారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ



సేవాపరు లకు అవార్డులు,సత్కా రాలు మరింత బాధ్యత ను పెంచుతాయని అ న్నారు.సమాజ సేవకుల ను మరింత మందిస్ఫూర్తిగా,ఆదర్శంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు...

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.,

**- జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐసిఎస్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగు వారిపై కేసులు నమోదు చేస్తున్న పోలీసు అధికారులు**

**- ఈ మాసంలో ఇప్పటి వరకు 1520 ఓ.డి. కేసులు నమోదు చేసామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐసిఎస్**

**- పట్టుబడిన మందుబాబులకు జిల్లా ఎస్పీగారి ఆదేశాలతో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు**

విజయనగరం, 24
ఎల్లోసింగం ప్రతినిధి



విజయనగరం జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పనని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆగష్టు 24న మరోసారి మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన మందుబాబులపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టేందుకుగాను జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ల చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, న్యూసెన్సు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని, పట్టుబడిన మైనర్లుకు, మందుబాబులకు కౌన్సిలింగు నిర్వహించాలని అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా సంబంధిత పోలీసు అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా లే-అవుట్లు, గ్రామ శివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు, సిబ్బంది డ్రోన్లతో దాడులు నిర్వహిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న మందుబాబులపై కేసులు నమోదు చేస్తున్నారు. ఈ మాసంలో ఇప్పటి వరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 1520 కేసులు నమోదు చేసామని, వీటిలో డ్రోన్స్ సహాయంతో మద్యం సేవించిన వారిపై 90 కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. మద్యం సేవించి, పట్టుబడిన మందుబాబులకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, ప్రజా శాంతికి భంగం కలిగించవద్దని సంబంధిత పోలీసు అధికారులు కౌన్సిలింగు నిర్వహించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా పనిచేయాలి

# గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- నందివాడలో కుంగిన నెప్రోలి డ్రైన కల్వర్టును పరిశీలించిన ఎమ్మెల్యే
- ఫోన్ల ద్వారా సమస్య తీవ్రతను ఇరిగేషన్, ఆర్ అండ్ బి - ఉన్నతాధికారులకు....వివరించిన ఎమ్మెల్యే
- భారీ వాహనాల రాకపోకలకు యుద్ధ ప్రాతిపదికన ప్రత్యమ్నాయ మార్గాల ఏర్పాటుకు చర్యలు...
- నెప్రోలి పరివాహక రైతాంగానికి సాగునీటి సమస్యను రానివ్వను....

నందివాడ ఎల్లోసింగం ప్రతినిధి

అనుకోని సమస్యలు, అవాంతర ఘటనల వల్ల...ప్రజలు ,రైతాంగం ఇబ్బందులు పడకుండా అధికారులు బాధ్యతతో పని చేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. మండల కేంద్రమైన నందివాడ గ్రామంలో శిధిలావస్థకు చేరిన నెప్రోలి డ్రైన్ కల్వర్టు ఆదివారం ఉదయం కుంగి పోయింది. దోసపాడు చానల్ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. మండల కేంద్రమైన నందివాడ గ్రామంలో శిధిలావస్థకు చేరిన నెప్రోలి డ్రైన్ కల్వర్టు ఆదివారం ఉదయం కుంగి పోయింది. దోసపాడు చానల్ నుండి ఈ కల్వర్టు ద్వారానే నెప్రోలి పరివాహక 15వేల ఎకరాలకు సాగునీరు సరఫరా అవుతుంది. ఈ ప్రమాదంతో సాగునీటి సమస్యలు ఎదురవుతా యేమోనని రైతులు ఆందోళనలో మునిగిపోయారు. మండలంలోని అత్యధిక గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు ఈ రహదారి ప్రధాన మార్గం కావడంతో.... భారీ వాహనాల రాకపోకలకు అవంతరాలు తలెత్తనున్నాయి. స్థానిక రైతంగం ద్వారా విషయం తెలుసుకొని హుటాహుటిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఘటనా స్థలానికి చేరుకొని కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి, రైతాంగం... నీటి సంఘాల చైర్మన్లు... టిడిపి నాయకులతో మాట్లాడారు. అనంతరం ఫోన్లు చేసి ఇరిగేషన్ మరియు ఆర్ అండ్ బి ఉన్నత అధికారులకు సమస్య తీవ్రతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ..... దోసపాడు చానల్ నెప్రోలి డ్రైన్ మధ్య కల్వర్టు నిర్మించేందుకు ఇప్పటికే రూ.35.75 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. వర్కు ఆర్డర్ పొందిన కాంట్రాక్టర్ త్వరగతిన పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పామన్నారు. భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదిక ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. పరివాహక రైతాంగానికి నీటి సమస్యలు రాకుండా ఇతర మార్గాల ద్వారా సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే రాము వెల్లడించారు. సమస్య తీవ్రతను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజలు, రైతులేవరు ఆందోళన చెందనవసరం లేదని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి నాయకులు సీతయ్య, నంబూరి రాకేష్, సింగరాల రాధాకృష్ణ, రాఘవరెడ్డి, తోట వెంకటేశ్వరరావు,దారం శ్రీను, నేరుసు నాగరాజు, మందపాటి నాగరాజు, అశోక్, దారం కనక నరేంద్రం, గండి సత్యనారాయణ, అంజిరెడ్డి, బాబిరెడ్డి,%ణ%. ప్రదీప్, రాజేష్, పలువురు రైతులు, ఇరిగేషన్ అధికారులు, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ మరియు డి ఈ కామేశ్వరరావు ఎమ్మెల్యే రాముతో కలిసి డ్రైన్ కుంగి ప్రాంతాన్ని పరిశీలించిన వారిలో ఉన్నారు.



## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



హనుమాన్ జంక్షన్ ఎల్లోసింగం ప్రతినిధి

బాపులపాడు మండలం కానుమోలు జిల్లా పరిషత్ హైస్కూల్ లో ది హనుమాన్ జంక్షన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో విజయవాడకు చెందిన హృదయాలయ హాస్పటల్ కు చెందిన డాక్టర్ శివరాం ప్రసాద్, డాక్టర్ బళ్ళా నాగార్జున, డాక్టర్ దాట్ల దివ్య సరోజ, డాక్టర్ సూర్య వంశీ, గుండె జబ్బులు సంబంధించిన పరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ, ఎకో, వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. శంకర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ కు చెందిన డాక్టర్ నాదెళ్ల విష్ణువర్ధన్, డాక్టర్ నాదెండ్ల స్వాతి, డాక్టర్ యువాన్ లు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ది హనుమాన్ జంక్షన్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యర్రంశెట్టి సాయి సదా స్వప్న కుమార్ మాట్లాడుతూ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేసినట్లు ఆయన తెలియజేశారు. హనుమాన్ రైస్ ట్రేడర్స్ అధినేత పొట్లూరి సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అట్టడుగున ఉన్న పేద ప్రజల సాధికారిత కోసం ప్రవేశపెట్టిన పీ-4 కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలు మేరకు బాపులపాడు మండలంలో ఏడు మెగా వైద్య శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించామని ఈరోజు మొదటి మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని పొట్లూరి ప్రసాద్ అన్నారు. శ్రీ మారుతి రైస్ ట్రేడర్స్ అధినేత పొట్లూరి శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ మెగా వైద్య శిబిరంలో 150 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేశామని, ప్రజలు ఉచిత మెగా వైద్య శిబిరాలలో పాల్గొని ఉచితంగా అందజేస్తున్న వైద్య సేవలను సద్వినియోగ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోజంక్షన్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి బళ్ళా వీర వెంకట్రావు, పి ఎస్ ఆర్ ప్రసాద్, పొట్లూరి రాము, కొండా హరి కిషన్ రాజు, లింగమల్లు సంతోష్, కొమ్మన వెంకట శ్రీధర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేగిరెడ్డి పాపారావు, దన్నే దుర్గారావు దుర్గారావు, చింతల అప్పారావు, పొట్లూరి వెంకటేశ్వరరావు, చలసాని శ్రీనివాసరావు, వీరపనేని రాజేశ్వరరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త నండూరి శర్మ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 27 తర్వాత ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద జిందాల్ నిర్వాసితుల నిరసన

శృంగవరపుకోట, బొడ్డవార24
ఎల్లోసింగం ప్రతినిధి

ఈ రోజు స్థానిక బొడ్డవరలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు జిందాల్ నిర్వాసితుల నిరసన గురించి వీడియో సందేశం ఇచ్చారు.జిందాల్ విషయంలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి రాష్ట్ర స్థాయి నుంచి కేంద్ర స్థాయి వరకు కూడా ఈ సమస్యని జిందాల్ రైతుల అవ్వనివ్వండీ, మరి రైతుల తరపున నేను అవ్వనివ్వండీ తీసుకెళ్లిన విషయం మీ అందరికీ కూడా తెలిసిందే అని అన్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ నుంచి గౌరవ కలెక్టర్కి 6వ లేదా 7 వ తారీకుల్లో ఉత్తరం అయితే రావడం జరిగింది అన్నారు.దీని మీద ఎంక్వయిరీ చేసి రిపోర్టును 15 రోజుల్లోగా ఇవ్వాలి అని కమీషన్ ఆదేశించింది అని అన్నారు. నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ కులాల వారి దగ్గర నుండి కూడా కలెక్టర్కి లెటర్ రావడం జరిగింది అలాగే నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ వారి దగ్గర నుండి కూడా గౌరవ కలెక్టర్కి లెటర్ రావడం జరిగింది అని అన్నారు.అలాగే స్టేట్ %బు% కమిషన్ దగ్గర నుండి కూడా గౌరవ ప్రిన్సిపల్ సెక్రటరీ కి అలాగే గౌరవ కలెక్టర్కి కూడా లెటర్ రావడం జరిగింది అని అన్నారు. ఈ జిందాల్ విషయం లో ఒక 15 రోజుల్లోగా ఎంక్వయిరీ చేసి సమగ్ర నివేదిక వారికి అందజేయమని కమీషన్ లు ఆదేశించాయి అని అన్నారు. ప్రతీ రోజూ, దాఖలు చేసిన కంప్లైంట్ మీద ఏమైనా ఎంక్వైరీ చేస్తారా అని చూస్తున్నాం అని అన్నారు. అదే విధంగా ఎవరైతే ఇక్కడ నష్టపోయిన రైతులు ఉన్నారో , ఆ రైతులందరూ కూడా %చీఎ=జ, చీజూ,చీజూజ% లకి ఇక్కడ నుండి కంప్లైంట్ లు ఇవ్వడం జరిగింది అని ,వాళ్ళ దరఖాస్తులు కూడా అక్కడ రిజిస్టర్ అయ్యాయి అక్కడ నుండి మెసేజ్ లు కూడా వచ్చాయి అని అన్నారు. తాను చేసిన కంప్లైంట్ ల కి అయితే కమీషన్ ల నుండి పంపిన ఉత్తరాలు వచ్చాయి మరి నేటికి కూడా వాటి మీద ఎటువంటి ఎంక్వయిరీలు జరిగినట్టు అనిపించలేదు అని అన్నారు. కలెక్టర్ గారు 15 ప్రతీ రోజూ, దాఖలు చేసిన కంప్లైంట్ మీద ఏమైనా ఎంక్వైరీ చేస్తారా అని చూస్తున్నాం అని అన్నారు. అదే విధంగా ఎవరైతే ఇక్కడ నష్టపోయిన రైతులు ఉన్నారో , ఆ రైతులందరూ కూడా %చీఎ=జ, చీజూ,చీజూజ% లకి ఇక్కడ నుండి కంప్లైంట్ లు ఇవ్వడం జరిగింది అని ,వాళ్ళ దరఖాస్తులు కూడా అక్కడ రిజిస్టర్ అయ్యాయి అక్కడ నుండి మెసేజ్ లు కూడా వచ్చాయి అని అన్నారు. తాను చేసిన కంప్లైంట్ ల కి అయితే కమీషన్ ల నుండి పంపిన ఉత్తరాలు వచ్చాయి మరి నేటికి కూడా వాటి మీద ఎటువంటి ఎంక్వయిరీలు జరిగినట్టు అనిపించలేదు అని అన్నారు. కలెక్టర్ గారు 15రోజుల్లోగా మా రైతులు అందరిని కూడా కూర్చోబెట్టి అడుగుతారని చూసాం అన్నారు, ఈ ప్రక్రియ అయితే జరగలేదు ,కలెక్టర్ కీ రిపోర్ట్ పంపించి ఉంటారేమో అని అనుకుంటున్నాం అని



అన్నారు.లేకపోతే 27 వ తారీఖు న వినాయక చవితి అయిపోగానే అందరమూ కూడా ఢిల్లీ వరకు వెళ్ళి అక్కడ జంతర్ మంతర్ దగ్గర నిరసన కార్యక్రమం చేయడానికి రైతులు అందరం నిర్ణయించుకున్నాం అని తెలిపారు. కొన్ని రోజుల కిందట నేషనల్ కన్స్యూమర్ ఫోరం నుండి పాండే వచ్చి, రైతులు అందరూ కూడా ఢిల్లీ వరకు వస్తే ఖచ్చితంగా పాండే కూడా అక్కడ నిలబడి రైతుల తరపున పోరాడుతాము, అక్కడ పర్మిషన్స్ అన్ని తీసుకుంటామని వారు కూడా భరోసా ఇవ్వడం జరిగింది అని అన్నారు. పాండే తో మాట్లాడటం జరిగింది , ఆయన కూడా 27 తర్వాత అక్కడ కార్యక్రమం చేద్దాం అని నిర్ణయం తీసుకోవడం జరిగింది అని అన్నారు.. ఈ రోజు ఏది అయితే మాట గౌరవం లేకపోయినా, భూమి కోల్పోయి అన్యాయం అయిపోయిన రైతుల మాటకి విలువ లేకపోయినా ఈ కమీషన్ ల నుండి వచ్చిన ఉత్తరాలకి కూడా ప్రభుత్వం కానీ, జిల్లా యంత్రాంగం కానీ స్పందించకపోవడం చాలా ఆశ్చర్యం గా ఉంది అని అన్నారు.స్పందించకపోతే ఏం అవుతుందో అది కూడా కమీషన్ ఆ లెటర్ లో పొందు పరిచింది అని అన్నారు. కమీషన్ లు 15 రోజుల్లో గా దీని మీద సమగ్ర దర్యాప్తు చేసి రిపోర్ట్ పంపించమని చెప్పారు అన్నారు. పంపిస్తే పంపిస్తారు లేదా వాళ్ళు ఎలాగో తెప్పించుకుంటారు అని అన్నారు. మేము మాత్రం ఢిల్లీ వెళ్ళి కమీషన్ ల ను రిక్వెస్ట్ చేసి , ఆ కమిషన్ లో ఉన్న మెంబర్ ను గాని ఛైర్మన్ ను గాని ఇక్కడకి ఆహ్వానించడం గతం లోనే జరిగింది అని అన్నారు. ఖచ్చితం గా రేపు 27 వ తారీఖు తర్వాత ఢిల్లీ వెళ్ళి వాళ్ళందరిని కూడా కలిసి , వాళ్ళని ఇక్కడకి ఆహ్వానించి వారి సమక్షం లో నే దర్యాప్తు చేయాలి అని రిక్వెస్ట్ చేస్తూ మళ్ళీ దరఖాస్తులు పెట్టడం జరుగుతుంది అని అన్నారు.కాబట్టి ఈ విషయం త్వరగా తేలిపోతుంది అని నమ్ముతున్నామని చెప్పారు.కోర్టు ల్లో వ్యవహారాలు ఒక పక్క నడుస్తుంటాయి .ఒక పక్క కమీషన్ వాళ్ళు 15 రోజుల లో దర్యాప్తు చేసి రిపోర్ట్ పంపించమన్నారు కాబట్టి ఎంక్వైరీ చేసి పంపిస్తారు అని మేము అయితే ఎదురుచూస్తున్నాం అని అన్నారు. జిందాల్ రైతుల సమస్య లు త్వరలోనే పరిష్కారం అవుతాయి అని అన్నారు.

# మహిళల అభివృద్ధే టిడిపి లక్ష్యం - పులివర్తి సుధా రెడ్డి

- సుధా రెడ్డి ఘన సత్కరించిన టీడీపీ మహిళలు
- 30న శ్రీ శక్తి విజయోత్సవ సభకు పిలుపు
- ఉచిత శిక్షణతో స్వయం ఉపాధికి ప్రోత్సాహం
- పంచాయతీ సమస్యలపై స్పందించిన సుధా రెడ్డి

చంద్రగిరిఆగస్టు 24 ఎల్లో సింగం

చంద్రగిరినియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి కుటుంబ సభ్యులతో మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి ఆదివారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమెను మహిళలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుధా రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసి ప్రజలకు నమ్మకాన్ని కలిగించిందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన శ్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండలంలోని ఉమ్మడి మంగళం పంచాయతీలో ఈ పథకాన్ని ప్రారంభించిన వారు ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులని గుర్తు చేశారు. 30న చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో నిర్వహించనున్న శ్రీ శక్తి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని మహిళలకు పిలుపునిచ్చారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టిందని, ముఖ్యంగా మెగా డీఎస్సీ, తల్లికి వందనం, దీపం పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసిన దృఢమైన పాలనను చూపించిందని చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గంలోని మహిళల అభివృద్ధికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో ఉచిత టైలరింగ్, జూట్ బ్యాగ్ తయారీ, జాబ్ మేళా, డిజిటల్ కామర్స్ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. పచ్చళ్ళు, తినుబండారాలు వంటి ఉత్పత్తులను ఆన్‌లైన్ ద్వారా అమ్ముకునే అవకాశాలను కూడా అందించామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తమ సొంత మండలాన్ని అభివృద్ధి



పథంలో నడిపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారనిఅన్నారు. చంద్రగిరి నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని కృషి చేస్తున్నారని తెలిపారు. సభ అనంతరం పులివర్తి సుధా రెడ్డి స్థానిక పంచాయతీకి చెందిన మహిళలతో ముఖాముఖి చర్చ జరిపారు. వారు పేర్కొన్న సమస్యలను ఎమ్మెల్యే గారికి, సంబంధిత అధికారులకు తెలియజేసి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

---

# ఏపీ బీజేపీ యువరథ సారథి సునీల్ రెడ్డి

## బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం

ఉమ్మడి కర్నూలు జిల్లా
కర్నూలు ఆగస్టు 24 ఎల్లో సింగం

**హర్షం వ్యక్తం చేస్తున్న మిత్రులు**

భారతీయ జనతా పార్టీ యువజన విభాగమైన భారతీయ జనతా యువమోర్చా ఏపీ రాష్ట్ర రధసారధిగా కర్నూలు జిల్లాకు చెందిన సునీల్ కుమార్ రెడ్డికి దక్కింది. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎస్. సునీల్ కుమార్ రెడ్డిని నియమిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నియామక పత్రం జారీ చేశారు. విద్యార్థి యువజ సంఘాల ద్వారా కీలక పోరాటాలు చేసి గుర్తింపు సునీల్ కుమార్ రెడ్డికి ఉంది. రాయలసీమ సమస్యలపై గళమెత్తిన యువగళం సునీల్ రెడ్డి అలాంటి యువనేతడు యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీ బాధ్యతలు అప్పగించడంపై మిత్రులు బీసీ,ఎసి,ఎస్టీ,మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు భరత్ కుమార్, ఎసి,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సాయి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**సునీల్ రెడ్డి రాజకీయ ప్రస్థానం**

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి స్వస్థలం కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం సాలహళ్లి గ్రామ ఇంటర్ డియట్ చదువుకొనే రోజుల్లో 2004 నుంచి ఏబీవీపీ కాలేజ్ యూనిటి సెక్రటరీగా ప్రస్థానం ప్రారంభించారు. ఆదోనిలోనే డిగ్రీ పూర్తి చేసి ఎంబీపి ఎంపి జర్మలిణం కర్నూలు, చిరుపతిలో పూర్తి చేశారు. విద్యార్థి దశ నుండి ఏబీవీపీ కార్యకర్తగా ఆదోనిలో ఆర్ట్స్ కళాశాల అధ్యక్షుడుగా ఆదోని మండల కన్ననిర్ గా రాష్ట్ర కార్యవర్గ సభ్య సభ్యుడిగా చార్యతలు నిర్వర్తించారు. ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు వేయాలని అనేడదైన ఉద్యమాలు చేసారు. 2010 నుండి 2014 కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా యూత్ అగైనెస్ట్ కారప్షన్ పేరుతో అవినీతి వ్యతిరేక ఆందోళనలో జిల్లా రథయాత్ర నిర్వహించారు. ఆదోని రూరల్ గ్రామాల విద్యార్థులకు లు నడపాలని నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా జూనియర్ కళాశాల మైదానంలో ఆకతాయిలు ఆటకట్టించడానికి పోలీస్ వారితో ఎన్నో రకాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కర్నూల్ జిల్లా కో-కన్వీనర్, జిల్లా కన్వీసర్ గా కర్నూలు కేంద్రంగా పనిచేశారు. జిల్లాలోని మారుమూల పాములపాడు, జూపాడుబంగ్ల,ఆస్పరి, అలూరు, శ్రీశైలం బండి ఆత్మకూరు లాంటి ప్రాంతాల్లో ఎబివిపి కమిటీలు చేసి కాషాయ జండా ఎగురవేసారు. కమ్యూనిస్టు విద్యార్థి సంఘం కంచుకోటుగా పేరున్న డోన్, కోడుమూరు లాంటి ప్రాంతాల్లో సైతం ఏబీపీపీకి పూర్వ వైభవం తీసుకుని వచ్చారు. 2011 నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్చదర్శిగా కర్నూలులో రాయలసీమ యూనివర్శిటీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధిక 100కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేశారు. 2012లో చెయడి కోర్సు చేసిన వారికి వెస్టిటీ అవకాశం కల్పించాలని కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తుల ధర్నా వేస్తూ అటెస్ట్ అయ్య వారం రోజుల పాటు నటీ జైల్ లో ఉండటం జరిగింది. 2014 నుంచి ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా నెల్లూరు రాష్ట్ర మహాసభల్లో ఎన్నికై రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో విశ్వవిద్యాలయాల విద్యలో రావాల్సిన మార్పులు సంస్కరణల కోసం ఉద్యమాలు నిర్వహించారు. ఫీజు రీయింబర్మెంట్ స్కాలర్షిప్ వీధులు ఇవ్వాలని రాష్ట్ర స్థాయిలో పోరాటాలు చేసి సాధించారు. నిరుద్యోగులకు, యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసువెళ్లి పలు కేంద్ర ప్రభుత్వ స్కీముల ద్వారా ఉపాధి శిక్షణ కేంద్రాలు నెలకొల్పేలా భూమిక పోషించారు. జాతీయ కార్యవర్తి సభ్యులు తిరుపతి కేంద్రంగా పూర్తి సమయం ఏబీవీపీ ఉద్యమాలలో పాల్గొంటూ రాష్ట్రంమొత్తం పర్యటనలు చేస్తూ ఎంతో మంది ఏబివిపి కార్యకర్తల అభిమామాలను చూరగొన్నారు. అనేక విద్యార్థి సమస్యల పైన ఉద్యమాలు చేసి కేసుల పెట్టించుకొని అనేక సమస్యల పైన ప్రోదాబాలు చేయడం జరిగింది. అనంతరం 2017లో బీజేపీలో చేది బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా అనేక



సమస్యల పైన ఉద్యమాలు చేసాడు. పలు ఎన్నికలలో బీజేపీ అభ్యర్యలయ ముద్దతుగా విస్తృత ప్రచారం చేశారు. సాదకల కుటుంబం నుండి వేరు చీజేపీ యువజన విభాగం చీజేవైఎం రాష్ట్ర అధ్యక్షలుగా విరమించి జకటం హర్శించదగ్గ విషయమని కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్షుడు అక్కమతోట రామక్రిష్ణ ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, సీనియర్ నాయకులు కపిలేశ్వరయ్య మాజీ జిల్లా అధ్యక్షులు జి.ఎ నాగరాజు. పొలంకి రామస్వామి, ప్రేమ్ కుమార్, కాశీ విశ్వనాథ్, సాయి ప్రవీష్ కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికైన సందర్భంగా మాత్యవంస్థ ఎబివిపి కార్యాలయాన్ని సందర్శించడం. జరిగింది. విద్యార్థి పరిషత్ పూర్వ కార్యకర్తలు మహేంద్ర, సూర్య, మహేష్ భాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఎబివిపి సంధాగ్ ప్రముఖ్ నాగఫణి శాస్త్రి విభాగ్ కన్వీనర్ ఎర్రిస్వామి మరియు కార్యకర్తలు సన్మానించారు.

---

# ఎరువుల దుకాణాలపై ఎమ్మార్వో ఆకస్మిక దాడి



## రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మార్వో

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 24 :-

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో గల ఎరువుల దుకాణాలపై మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) పి.అప్పలరాజు, ఎస్ ఐ, మరియు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ తో కలిసి దాడులు నిర్వహించి రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రైతులకు అందించే ఎరువులను ధరలు పెంచి రైతులకు అమ్మినట్లు అయితే తగు చర్యలు తీసుకుంటామని అలాగే రైతులకు నాణ్యమైన ఎరువులు అందివ్వాలని రికార్డులను ఎప్పటికప్పుడు సరిచేయాలని అలాకాకుండా రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన షాపు యజమాని పై కఠిన చర్యలు తీసుకొని లైసెన్సులను రద్దు తాసిల్దార్ తెలిపారు

# క్రీడాహబ్‌గా తిరుపతిని అభివృద్ధి చేస్తాం

- తిరుపతిలో 30 ఎకరాల్లో క్రీడా సదుపాయాలు కల్పించబోతున్నాం
- శాప్ చైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో అమరావతి ఛాంపియన్‌షిప్
- రాష్ట్రస్థాయి పోటీలు -ప్రారంభించిన క్రీడాశాఖామంత్రి ఎమ్.రాంప్రసాద్‌రెడ్డి
- ప్రత్యేక ఆకర్షణగా సినీహీరో నారా రోహిత్
- ప్రతిష్టాత్మకంగా నేషనల్ స్పోర్ట్స్ డేను నిర్వహిస్తున్నాం శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు



**తిరుపతి ఆగస్టు 24/ఎల్లో సింగం**

తిరుపతి జోన్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, 30 ఎకరాల్లో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడాసదుపాయాలను కల్పించబోతున్నామని క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 29న జరగనున్న నేషనల్ స్పోర్ట్స్ డేను పురస్కరించుకుని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ తారకరామా స్టేడియంలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి పోటీలను క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, సినీ హీరో నారా రోహిత్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. తొలుత ఆర్చరీ కోర్టును సందర్శించి యారో విడిచిపెట్టడంతోపాటు రైఫిల్ షూటింగ్ పోటీల్లో పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం క్రీడారంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని అన్నారు. అంతర్జాతీయ క్రీడారంగంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి క్రీడాకారులు రాణిస్తున్నారంటే సీఎం చంద్రబాబు నాయుడే కారణమన్నారు. ఏపీలో సీఎం చంద్రబాబుతోనే క్రీడల అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వం కూడా అనేక సంస్కరణలు చేపడుతోందని అన్నారు. తిరుపతిలో క్రీడారంగాన్ని ప్రోత్సహించే దానికి 30 ఎకరాల కేటాయించామన్నారు. రానున్న రోజుల్లో తిరుపతి నగరం కూడా క్రీడాహబ్‌గా మారనుందన్నారు. రాజధాని అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ సిటీని స్థాపిస్తున్నామన్నారు. మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 421 ఉద్యోగవకాశాలు కల్పిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో అనేక మార్పులను తీసుకొస్తున్నారన్నారు.

శాప్ చరిత్రలోనే తొలిసారి ప్రతిష్టాత్మకంగా స్పోర్ట్స్ డే.. గతానికి భిన్నంగా శాప్ చరిత్రలోనే జాతీయ క్రీడాదినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా, క్రీడాకారులకు ప్రయోజనకంగా నిర్వహిస్తున్నామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు వివరించారు. దానిలో భాగంగానే అమరావతి ఛాంపియన్‌షిప్ పేరుతో జిల్లాస్థాయి, జోనల్ స్థాయి పోటీలను ముగించుకుని రాష్ట్రస్థాయి పోటీలను ప్రారంభించామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మేజర్ ధ్యాన్చంద్ ను స్మరించుకుంటూ ఈనెల 29వ తేదీన విశాఖపట్టణంలో జరిగే నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకల్లో సీఎం చంద్రబాబునాయుడు చేతులు మీదుగా నగదు ప్రోత్సాహకాలు, పతకాలు అందజేస్తామనన్నారు. క్రీడాంధ్రప్రదేశ్ సాధనకు సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో పనిచేస్తున్నారన్నారు. అలాగే ప్రతీ ఏటా ఇదే మాదిరిగా నేషనల్ స్పోర్ట్స్ డేను నిర్వహించేందుకు శాప్ బోర్డు నిర్ణయిందన్నారు. దీనికి సంబంధించి త్వరలోనే పాలసీని కూడా తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. క్రీడలు, క్రీడాకారుల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా నారా రోహిత్..**

క్రీడలను ప్రోత్సహించడంలో నారా కుటుంబం ఎల్లవేళలా ముందుంటుందని సినీ హీరో నారా రోహిత్ మరోసారి రుజువు చేశారు. రాష్ట్రస్థాయి పోటీల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి నారా కుటుంబం కృషి చేస్తుందని వివరించారు. దేశఖ్యాతిని పెంపొందించడంలో క్రీడాకారుల పాత్ర కీలకమన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ నేషనల్ స్పోర్ట్స్ డేను పురస్కరించుకొని స్టేట్ లెవెల్ అమరావతి ఛాంపియన్షిప్ కార్యక్రమం తిరుపతిలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆర్చరీ ,వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్ ,అథ్లెటిక్స్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, హాకీ ,కబడ్డీ ,ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించడం హర్షణీయమన్నారు. సౌకర్యాలు కల్పించామని తెలిపారు. అనంతరం శాప్ ఎండీ పీఎస్.గిరీషా మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు 1300 మంది క్రీడాకారులు హాజరయ్యారన్నారు.

ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్సింహ యాదవ్, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిగారు, హ్యాండ్ క్రాఫ్ట్స్ కార్పొరేషన్ ఛైర్మన్ హరిప్రసాద్, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ, పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా బాబురెడ్డి, శాప్ డైరెక్టర్లు రమణారావు, రవీంద్రనాథ్, ఎండీ.రమేష్, పీబీవీఎస్ఎన్ బుచ్చిరాజు, కె.జగదీశ్వరి, సంతోష్ కుమార్, రజినీ పాల్గొన్నారు.

## విజయంలో ఆడపడుచు అనురాధ దంపతులు..

### డీఎస్సీలో ఉమ్మడి జిల్లాల్లో 6వ స్థానం సాధించిన శ్యామల

**విజయనగరం, 24**
**ఎల్లోసింగం ప్రతినిధి**

డీఎస్సీ ఎస్జిటిలో ఫలితాలలో తాను సాధించిన విజయం వెనుక తన ఆడపడుచు ఎడ్ల అనురాధ మరియు ఆమె భర్త ఎడ్ల శ్రీను అందించిన సహకారం వలనే ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఎస్జిటి ఫలితాల్లో 6వ స్థానాన్ని సాధించినట్లు విజేత నడిపేన శ్యామల తెలిపారు.పూసపాటి రేగ మండలం రెల్లివలస గ్రామానికి చెందిన శ్యామలకు తల్లిదండ్రులు విద్యాబుద్ధులు నేర్పిస్తే,వివాహం అనంతరం విజయనగరం అయ్యన్నపేటకు చెందిన తన అత్తింటి వారు అందజేసిన సహకారం మరువలేనిదని శ్యామల స్పష్టం చేశారు.2018



డీఎస్సీలో 70 శాతం మార్కులను సాధించిన తాను ఈరోజు డీఎస్సీ ఫలితాల్లో ఉమ్మడి విజయనగరం జిల్లాలో 92.8 శాతం మార్కులతో 6వ స్థానాన్ని సాధించడం వెనుక తన భర్త,అత్తమామల సహకారంతోపాటు ప్రధానంగా తన ఆడపడుచు ఎడ్ల అనురాధ,ఆమె భర్త శ్రీనివాసరావు దంపతులు కృషి ఎంతో కీలకమైనదని తెలిపారు. ఈ దంపతులిద్దరూ తన కుమారుడిని పుట్టినప్పటి నుండి నేటి వరకు పెంచడం వలన తాను కష్టపడి చదివి జిల్లా స్థాయిలో 6వ ర్యాంకును సాధించి,ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించేందుకు అవకాశం కలిగిందని శ్యామల పేర్కొన్నారు.



**గోవా : ఆగస్టు 24 ఎల్లో సింగం న్యూస్.**

గోవా గవర్నర్, గౌరవనీయులు, మాన్యశ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు కలిసిన విజయనగరం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కర్రోతు వెంకట నరసింగరావు, గదుల వెంకటరావు, పొగిరి పైడిరాజు, మాతా బుజ్జి, బూడి రమేష్ లు కలిసి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. విజయనగరం ని విడిచి ఉండటం ఒకవైపు కష్టం అనిపించినా, గోవా రాష్ట్ర గవర్నర్ గా ఎంపికై జిల్లా ఖ్యాతిని దశదిశలా వ్యామింప చేశారని, గోవా రాష్ట్ర గవర్నర్ గా అవ్వడం గోవా రాష్ట్ర ప్రజల అదృష్టం అని చెప్పారు. అలాగే ముందస్తు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన ఆశీస్సులు తీసుకోవడం జరిగింది

## భవన నిర్మాణం ప్రకారం ఆస్తి పన్ను ఉండాలి

### జిల్లా కలెక్టర్, కమిషనర్(ఎఫ్.ఎ.సి.) పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, ఎల్లో సింగం న్యూస్.**

నగరంలో ప్రతి ఇంటికి ఆస్తి పన్ను విధిగా ఉండాలని, భవన నిర్మాణం అనుమతి ప్రకారం మాత్రమే నిర్మాణాలు ఉండాలని జిల్లా కలెక్టర్, కమిషనర్ (ఎఫ్.ఎ.సి.) పి.ప్రశాంతి అన్నారు.విద్యానగర్, వీవర్స్ కాలనీ, తాడితోటలోని కరుణ శ్రీ ఆస్పత్రి, జేఎన్ రోడ్డులోని సాల్ట్ హాస్పిటల్, ఏవీఏ రోడ్డులోని పాంటలూన్స్ సహా పలు భవనాలను ఆమె పరిశీలించారు. ఆమోదం పొందిన ప్లానింగ్ కు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని, కలెక్టర్ పర్యటన నేపథ్యంలో సచివాలయ అడ్మిన్ ఇందుకు పూర్తి బాధ్యత అడ్మిన్ సెక్రటరీలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వహించాల్సి ఉంటుందన్నారు. గృహాలు, వాణిజ్య సముదాయాలు కు ఇచ్చిన అనుమతులు, అక్కడి నిర్మాణాలు, వాటికి సంబంధించి పన్నులు హేతుబద్ధత విధానంలో ఉన్నాయో లేదా కూడా ఖచ్చితంగా పరిశీలనా



చేయడం ముఖ్యం అన్నారు.కలెక్టర్ వెంట అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్. వెంకట రమణ, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులతో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ భేటి



**చంద్రగిరిఎల్లో సింగం న్యూస్.**

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఆదివారం తిరుపతిలోని వారి నివాసానికి చేరుకున్న ప్రశాంతమ్మను నాని దంపతులు సాదరంగా ఆహ్వానించారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారు చర్చించారు.

# జగన్.. వైసీపీ నుంచి రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే : ప్రత్తిపాటి

**- దుష్ప్రచారాన్ని నమ్ముకున్న వైసీపీని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.**

**- నరసరావుపేట పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి**




నరసరావుపేట

జగన్ .. వైసీపీనేతలు సహా వారు పెంచిపోషిస్తున్న అవినీతి మీడియా... కూటమిప్రభుత్వ సుపరిపాలనపై, ప్రజలు ఆదరిస్తున్న పథకాలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టడంలో టీడీపీ శ్రేణులు మరింత చురుగ్గా వ్యవహరించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారంనరసరావుపేటలోని నవయుగ ఫంక్షన్ హాల్లో జరిగిన పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి. పార్లమెంట్ పరిశీలకులుగా పార్టీ నాయకత్వం నియమించిన జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ సభ్యులు జ్యోతుల నెహ్రూ, ఏపీ.ఎస్. ఆర్.టీ.సీ ఛైర్మన్, మాజీఎంపీ కొనకళ్ల నారాయణరావు, పార్టీ రాష్ట్ర నాయకులు మందలపు రవి, పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తో కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి నేతలు మాట్లాడారు. దుష్ప్రచారం చేస్తున్న వైసీపీపై టీడీపీ శ్రేణులు రాజీలేని పోరాటం చేయాలి ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్టుగా జగన్ అనే విషనాగు... వైసీపీ అనే విషవృక్షం బారి నుంచి రాష్ట్రాన్ని, ప్రజల్ని కాపాడాల్సిన బాధ్యత టీడీపీపైనే ఉందన్న ప్రత్తిపాటి.. వైసీపీని ప్రజలు రాష్ట్రం నుంచి తరిమికొట్టేరోజులు దగ్గర్లోనే ఉన్నాయని చెప్పారు. ప్రజల సంతోషం.. సంక్షేమం కోసం నిబద్ధతతో పారదర్శకంగా పనిచేస్తున్న ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తున్న వైసీపీపై పార్టీ శ్రేణులు రాజీలేని పోరాటం చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు భావితరాల సంక్షేమం.. రాష్ట్రప్రగతికోసం విరామం లేకుండా పనిచేస్తున్నారని, ఆయన కష్టాన్ని.. శ్రమను ప్రజలు అర్థం చేసుకోవాలని ప్రత్తిపాటి కోరారు. కార్యక్రమంలో చీఫ్ విప్ జీ.వి. ఆంజనేయులు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీ నారాయణ, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చదలవాడ అరవిందబాబు, భాష్యం ప్రవీణ్, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఇబ్బందిపడుతున్నారు

## అచ్చెన్నను కలిసిన ఎమ్మెల్యే

సీతంపేట ఆగస్ట్ 24(ఎల్లో సింగం)

నియోజకవర్గంలో ఎరువుల కొరతతీవ్రంగా ఉందని, దీనివల్ల రైతులు ఇబ్బందులుపడుతున్నారని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ..వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికితీసుకెళ్లారు. ఆదివారం విజయవాడలో మంత్రిస్వగృహంలో ఆయన్ను కలిసి, ఎరువులసమస్యను వివరించారు. ఎరువుల కొరతఉండటం వల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, బ్లాక్ మార్కెట్లో అధికధరలకు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఖరీఫ్ పంటకు ఎరువులు లేకపోవడం వల్లపంట కూడా నాశనమయ్యే పరిస్థితిఉందన్నారు. ఎమ్మెల్యే వినతిపై మంత్రిసానుకూలంగా స్పందించారు. మంత్రిని కలిసినవారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శికె.అప్పలనాయుడు, వైస్ ఎంపిపివాకముడిఅనిల్, జాడ శ్రీధర్, ఉదయాన ఉదయభాస్కర్,నవీన్ తదితరులు ఉన్నారు.



# వినాయక వ్రతకల్పం - 2025 పుస్తకావిష్కరణ

**చిట్టి చేతులతో మట్టి గణేశులు సిద్ధం.**

**9 ఏళ్లుగా వినాయక వ్రతప్రధాయిని పుస్తకావిష్కరణ అభినందనీయం.**

తిరుపతి, ఆగస్టు 24/ఎల్లో సింగం

ప్రతి ఏటా తొలి తెలుగు పండుగ వినాయక చవితి సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ సుకుమార్ రాజు ఆధ్వర్యంలో రూపొందిన గణేశ పూజా విధానంతో కూడిన వినాయక వ్రతకల్పం - 2025 పుస్తకావిష్కరణ అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం ఉదయం తిరుపతి కపిలి తీర్థం సమీపం దివ్య రామం ప్రాంగణంలో చిన్నారులచే చిట్టి పొట్టి మట్టి గణేశులను తయారుచేసే శిక్షణ కార్యక్రమంలో వినాయక వ్రతకల్పం పుస్తకాన్ని మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ ఆఫీసర్ రవి, మానవతా కో చైర్మన్ రాళ్లపల్లి మాధవ నాయుడు, మానవతా విద్యా కమిటీ కార్యదర్శి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పనపాకం వేణుగోపాల్, ల్యాండ్ లార్డ్, ప్రముఖ వ్యాపారవేత్త కిలారి రూపేందర్ నాయుడు, కార్యనిర్వాహకులు సోము రవికుమార్ శివాజీ, శ్రీధర్, జయంత్, హేమంత్, పొన్నాల రవికుమార్, సారిక, స్వాతి, సుందర కుమార్ రాజు తదితరులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణకు పర్యావరణ సమతుల్యతకు మట్టి వినాయకులనే పూజించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన బొమ్మలను పూర్తిస్థాయిలో నిషేధించాలన్నారు. అప్పటికప్పుడు చిట్టి చేతులతో మట్టి బొమ్మలను తయారు చేసి పూజలు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. భవిష్యత్ తరాల బాగు కోసం మట్టితో తయారుచేసిన



విగ్రహాలను పూజించాలన్నారు. వినాయక వ్రతకల్పం పుస్తకంలో మట్టి వినాయకులను ఎందుకు పూజించాలి? గణపతిని ఆకులతో ఎందుకు పూజిస్తారు? 21 రకాల పత్రితో గణపతిని ఆరాధించడంలో ఆంతర్యం ఏమిటి? మట్టికి మనిషికి ఉన్న సంబంధం గురించి, పూజా విధానాన్ని సవివరంగా అందించిన సీనియర్ జర్నలిస్టు సుకుమార్ ను అభినందించారు. అనంతరం పుస్తకాలను అందరికీ ఉచితంగా పంపిణీ చేశారు.

# ఐటిడిఏ పిఒను కలిసిన జనసేనపార్టీనాయకులు

సీతంపేట ఆగస్ట్ 24(ఎల్లో సింగం)

సీతంపేట ఐటిడిఎ పిఒ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆదివారం జనసేన మండల అధ్యక్షులు మండంగివిశ్వనాథం,నాయకులుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగామండలంలో ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు.కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు సవరప్రసాదరావు, కుండంగి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శితిరుమలరావు, నాయకులు పాల్గొన్నారు.



# కుప్పం కెనాల్ హంద్రీనీవా కాలువ కు కృష్ణమ్మ పరవళ్ళు కుప్పానికి హంద్రీనీవా



కుప్పం, ఆగస్టు 24/(ఏ ల్లో సింగం)

కాలువలో కృష్ణా జలాలకు హారతి పట్టి పూజలు చేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పిఎస్ మణిరత్నం ఆర్టిసి వైస్ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ప్రజలు రైతులు ఈ కార్యక్రమంలో మాజీ రామకుప్పం మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ని ప్రతి ఒక్కరు ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తారని జీవితంలో మరుపురాని నియోజకవర్గ ప్రజలకు రైతులకు శ్రామికులకు కార్మికులకు కాలువ నీళ్ళు ఎంతో ప్రయోగమని ఆయన ఈ కార్యక్రమంలో తెలిపారు అందరూ హర్షం వ్యక్తం చేస్తూ శాంతిపురం మండల జయరాం రెడ్డి నాయకులు ప్రజలు రైతులు కార్యకర్తలు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు ఈ కార్యక్రమంలో ఆంజనేయ రెడ్డి పంచాయతీ పార్టీ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి.టీవీ రవి.రైతులు పాల్గొన్నారు

# నేడు రేషన్ కార్డులు పంపిణీకి ఏర్పాట్లు....

## తహసీల్దార్ ఎం శ్రీను



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

బొబ్బిలి పట్టణంలో ఉ న్న శ్రీ కళాభారతి ఆడి టోరియంలో సోమవా రం ఉదయం కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయ నున్నట్లు తహసీల్దార్ ఎం శ్రీను ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గంలో ఉన్న బొబ్బిలి, రామభద్రపురం, బాడంగి,తెర్లాం మండ లాలకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డు లను స్థానిక ఎమ్మెల్యే బేబినాయన పంపిణీ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి అధికారు లు, లబ్ధిదారులు, రేషన్ డీలర్ లు హాజరు కావా లని తహసీల్దార్ ఎం. శ్రీను కోరారు...

# రైల్వేకోడూరు నియోజకవర్గంలో

## ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలోకి భారీ చేరికలు..





కోడూరు ఎల్లో సింగం న్యూస్

కోడూరు మండలంలోని బొజ్జవారిపల్లి పంచాయతీ,దాదివారిపల్లి గ్రామం నందు నిర్వహించిన విశేషమైన కార్యక్రమంలో 200కు పైగా వైఎస్సార్‌సీపీ మద్దతుదారు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుని టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమం రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు ముక్కా రూపానంద రెడ్డికి గజమాలవేసి ఘనంగా స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీలోకి చేరిన వారికి పసుపు కండువా కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, "ప్రజలు వైఎస్సార్‌సీపీ పాలనపై విసుగెత్తి, అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా, ప్రజల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీనే సరైన వేదికగా గుర్తించి భారీగా ప్రజలు చేరిక ప్రజల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీనే సరైన వేదికగా గుర్తించి భారీగా ప్రజలు చేరిక అవుతున్నారని.. రాబోయే రోజుల్లో మరెందరో వైసీపీను వీడి టీడీపీ లోకి చేరే అవకాశం ఉందని" ఆయన అన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించిన లిముక్కా రూపానంద రెడ్డికి జనం అడుగడుగునా ఘనస్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ లొ చేరిన వారి వివరాలు లినందలూరు సుబ్రమణ్యం రెడ్డి అలియాస్ చిట్టి ఆధ్వర్యంలో నందలూరు శ్రీనివాసులరెడ్డి గారు,సింగమాల వెంకట్ రెడ్డి, సింగమాల రామసుబ్బారెడ్డి, సింగమాల సుబ్రహ్మణ్యం రెడ్డి. చిన్నపోలు జయరామిరెడ్డి, నందలూరు నరసింహ రెడ్డి, నందలూరు సుబ్రమణ్యం రెడ్డి, నందలూరు సుబ్బరామిరెడ్డి, నందలూరు వెంకటసుబ్బరెడ్డి, నందలూరు వెంకట రెడ్డి, నంద్యాల వెంకట రెడ్డి, దేశీ నరసింహ రెడ్డి, నందలూరు రాజమోహన్ రెడ్డి, నందలూరు సుమంత్ రెడ్డి, మరియు ఉప్పులేటి బాల, రాఘవాపురం యాగ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఓబులువారిపల్లి మండలం, బెస్తపల్లి ముక్కా సుబ్రహ్మణ్యం రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్సవ కమిటీ కార్యాలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ.



తిరుపతి వేల్లో సింగం న్యూస్

ఉత్సవ కమిటీ కార్యాలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ. ఈసందర్భంగా మాట్లాడుతూ హిందువుల్లోఐక్యత పెంచేందుకు బహిరంగంగా వేడుకలు చేసే సంప్రదాయం ప్రారంభం అయింది. ప్రతి శుభకార్యం ముందు వినాయక స్వామిని పూజించడం మన సంప్రదాయం. వినాయక చవితి వేడుకలు ఇళ్లలోనే కాకుండా వినాయక చవితి వేడుకలు ఇళ్లలోనే కాకుండావాడవాడలో చేసుకోడం ప్రత్యేకత. అందరిలో ఐకమత్యం, కష్టాన్ని పంచుకునేటువంటి తత్వం, ఖర్చుల నిర్వహణ సామరస్యత నేర్పేది వినాయక చవితి వేడుకలు. తిరుపతిలో 24 సంవత్సరాలుగా మహోత్సవ కమిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అభినందిస్తున్నాను. రాజకీయాల కతీతంగా సంఘ ప్రేరణతో పనిచేయడం ముదావహం. మహోత్సవ కమిటీ కన్వీనర్ గా సామంచి శ్రీనివాస 24 ఏళ్లుగాఓర్పుతో నేర్పుతో నిర్వహిస్తున్నారని మీ ద్వారా తెలిసి వచ్చింది లభించే లక్షణాలు. తిరుపతి ఆధ్యాత్మిక నగరం లో మహోత్సవ కమిటీ చేసే కార్యక్రమాలు రానున్న కాలంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు కమిటీ సభ్యులు, మత పెద్దలు సహకరించాలి

### అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు



అనంతపురం: ఎల్లో సింగం న్యూస్

వినాయక ఉత్సవాల నేపథ్యంలో అన్ని మతాల పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులతో ఆదివారం అనంతపురం డీఎస్పీ ఆఫీస్ లో నగర పోలీసుల శాంతి కమిటీ సమావేశంనిర్వహించారు, గణేష్ ఉత్సవాల ప్రశాంత నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు, మత పెద్దలు సహకరించాలని అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు,గణేష్ మంటపాలు, పందిళ్ళ ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు,గణేశ్ ఉత్సవాల నిర్వహణలో అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా సభ్యులు బాధ్యత వహించాలన్నారు,ఉత్సవాల నిర్వహణలో ప్రతీ ఒక్కరూ మతసామ రస్యాన్ని పాటించాలని... ఇతర మతాల వారికి ఎటువంటిఇబ్బందులు గురి చేయకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలన్నారు,సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగు డాన్సులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు,ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామని....మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దన్నారు.

## పేదవారికి ఆర్థికంగా తోడ్పాటు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపకరిస్తుంది: ఎమ్మెల్యే బోడే ప్రసాద్



పెనమలూరు ఎల్లో సింగం న్యూస్

పెనమలూరు నియోజకవర్గం పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని కంకిపాడు మండలం,పెనమలూరు మండలం, తాడిగడప మున్సిపాలిటీ, గ్రామాలకు చెందిన 14 మందికి షుమారు 9లక్షల83వేల560 రూపాయల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గారు మాట్లాడుతూ..... నియోజకవర్గంలో పేద బడుగు వర్గాల ప్రజలు,హస్పిటల్ వెళ్లి నగదు చెల్లించిన పేదవారికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో,పేద బడుగు వర్గాల ప్రజలు,హస్పిటల్ వెళ్లి నగదు చెల్లించిన పేదవారికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు %జవీ=ఖీ% ద్వారా ఆర్థిక సహాయం చేయడం ద్వారా ఆయా వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని, గడచిన సంవత్సరంలో 782 మందికి 7 కోట్ల 27 లక్షలు రూపాయల మేర పేదవారికి %జవీ=ఖీ% ద్వారా ఆర్థిక సహాయం చేయడం సంతోషంగా భావిసున్నాననీ, ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం






చల్లపల్లి: ఆగస్టు :24: ఎల్లో సింగం న్యూస్

డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా ప్రభుత్వంచే ప్రశంసాపత్రం పొందిన సందర్భంగా మిత్రబృందం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పార్కులో సన్మానం జరిగింది. చల్లపల్లి సిఐ కె.ఈశ్వరరావు ముఖ్య మిత్రబృందం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పార్కులో సన్మానం జరిగింది. చల్లపల్లి సిఐ కె.ఈశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని తూము వెంకటేశ్వరరావును సన్మానించారు. చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, విశ్రాంత ఈఓఆర్డీ దాసి సీతారామరాజు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కైతేపల్లి దాస్, నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, బుల్లా కిషోర్, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు,బుల్లా కిషోర్, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, ఉప్పల సాంబశివరావు, మోర్ల శివ, అడపా గురవయ్య, జీవి.తాతారావు, పాలడుగు రత్నబాబు, బోలెం రామారావు, దిరిశం వెంకట్రావ్, బత్తుల ప్రసాద్, శీనమ్మ, ప్రెస్ పూర్ణ, మేరుగు రమేష్, చిర్ల కిషోర్, మాతంగి నరసింహారావు, శంకరరావు, చెక్ పోస్ట్ వెంకటేశ్వరరావు, చోడాబత్తిన ఆదినారాయణ, వాకర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షపై పోరాటం మా ఇంటి నుంచే ప్రారంభమైంది



**రాప్తాడు:-ఎల్లో సింగం ప్రతినిధి :**
కుల వివక్షపై పోరాటం మా ఇంటి నుంచే ప్రారంభమైందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం బండమీదపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం ఎంపీ బి.కే.పార్థసారథి, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. గ్రామానికి వచ్చిన నేతలకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం మధ్య ఊరేగింపు నిర్వహించారు. వందలాదిగా తరలివచ్చిన జనం మధ్య అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే సునీత, పార్థసారథి, శ్రీరామ్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి బెంగళూరు నుంచి కూడా పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక్క కులానికి, మతానికి చెందిన వాడు కాదని.. ఆయన అందరి వాడన్నారు. ఆ రోజుల్లో దళితులు చదువుకోవడం అంటే చాలా కష్టంగా ఉండేదని.. కానీ అలాంటి రోజుల్లో ఎన్నో డిగ్రీలు చదివి.. ఆర్థిక శాఖ మంత్రి అయ్యారన్నారు. అంతేకాకుండా ఎంతో విలువైన రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు. అప్పట్లో మా గ్రామంలో దళితులు నీరు తాగాలంటే బావిలోకి దిగనిచ్చే వారు కాదని.. దీనిని తొలిసారిగా వ్యతిరేకించింది.. తన మామ పరిటాల శ్రీరాములు అని గుర్తు చేశారు. మా కుటుంబానికి కులం లేదు, మతం లేదన్నారు. మేము ఇప్పటికీ ఎవరు వచ్చినా మా టేబుల్ పై అంతా కలిసి భోజనం చేస్తామన్నారు. కానీ ఇప్పటికీ చాలా చోట్ల దళితులు, బీసీలు అంటూ వేరుగా చూస్తున్నారని.. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ముఖ్యంగా అట్టడుగు వర్గాల వారు బాగుండాలని అంబేద్కర్ తపించారన్నారు. ఆయా కుటుంబాల వారు పిల్లల్ని బాగా చదివించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో కష్టాల్లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చారన్నారు. పింఛన్లు తొలిగించారని కొందరు వైఎస్ఆర్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని.. దీనిని ఎవరూ నమ్మవద్దని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతాయన్నారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఒక ఆలయం ప్రారంభోత్సవం జరిగినంత ఘనంగా నిర్వహించారన్నారు. అంబేద్కర్ విగ్రహంలో ఉన్న గంభీరమైన చూపు వెనుక ఎన్నో బాధలు ఉన్నాయన్నారు. అంటరానితనం రాజ్యమేలుతున్న సమయంలో ఆయన లండన్ లో 32 డిగ్రీలు చేశారన్నారు. మన దేశానికి వచ్చిన తర్వాత ఒక ఉద్యోగిగా కూడా ఆయన వివక్ష ఎదుర్కొన్నారన్నారు. అలాంటి సమయంలో నోరు లేని వారి కోసం ఒక పత్రికను కూడా స్థాపించారన్నారు. అందుకే మన చదువు సమాజం కోసం అని గుర్తించి రాజ్యంగం రాశారన్నారు. ఆ రోజుల్లో రాజ్యంగం రాసిన తర్వాత రాజకీయాలకు స్వస్థిపలికారంటే ఆయన ఎంత విలువ కలిగిన నాయకుడో అర్థం చేసుకోవచ్చున్నారు. ఈ రోజు దేశానికి ముఖ చిత్రం లాంటి రాజ్యంగం ఉందంటే.. దానికి కారణం అంబేద్కర్ అన్నారు. హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నెరవేరాలంటే.. అన్ని వర్గాల వారు చదువుకోవాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, డబ్బు సంపాదించడంతో పాటు రాజకీయాల్లో కూడా రాణించాలన్నారు. గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాలకు దూరంగా ఉండటమే కాకుండా ఐకమత్యంగా ముందుకు సాగించాలన్నారు. గత ఐదేళ్లు అంబేద్కర్ రాజ్యంగం కాకుండా.. రాజారెడ్డి రాజ్యంగం నడిచిందన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ కావాలని కోరగా.. ఎంపీ అక్కడికక్కడే 20లక్షలు ఎంపీ నిధుల నుంచి ఇస్తామని ప్రకటించారు.

## మట్టి గణపతినే పూజిద్దాం - ఎమ్మెల్యే బేబినాయన...



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**
మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణా న్ని కాపాడుకుందామని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. ఆదివారం బొబ్బిలి కోట లో గ్రీన్ బెల్ట్ సొసైటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బేబినాయన పర్యావర ణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహా ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే బేబినాయన మాట్లా డుతూ పకృతికి హాని క లిగించే ఖరీదైన రంగుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహా లు వినియోగించి,పర్యా వరణానికి హాని చేయవద్దని హితవు పలికారు. మట్టిలో నీటిలో త్వరి తంగా కరిగిపోయే మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని,ఇత ర పదార్థాలతో చేసిన వి గ్రహాలను వినియోగించి మన భావితరాలకు ము ప్పు కొనితేవడం మంచి ది కాదని, పర్యావరణ సంబంధమైన వినాయక చవితి పర్యావరణ హి తంగా జరిపి ప్రకృతిని కాపాడాలని అన్నారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరు బాధ్యతతో ఈ విషయం పై శ్రద్ధ వహించి పర్యావ రణ పరిరక్షణకు నడుం కట్టాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో పురపాలక ఛైర్మన్ రాం బార్కి శరత్ బాబు,సుం కరి సాయి రమేష్, చిం తా, శారద, శ్రీధర్, కృష్ణ మూర్తి సత్యరాజు గ్రీన్ బెల్ట్ అధ్యక్షుడు ఎస్ వి రమణమూర్తి, వెంకటనా యుడు,సత్యంనాయడు, బాల భాస్కరరావు,ల క్ష్మణరావు,వెంకటరమ ణ,చప్ప అప్పలనాయు డు, సింహాచలం తదిత రులు పాల్గొన్నారు...

## స్టేట్ నీట్ ర్యాంకర్ కు ఎమ్మెల్యే బేబినాయన సత్కారం...



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...**
బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో గల రామభద్ర పురం మండలం మామి డివలస గ్రామానికి చెంది న ఆకుల హర్షవర్ధన్ నీ ట్ పరీక్షలో రాష్ట్రంలో ప్ర థమ స్థానం,జాతీయస్థా యిలో 369 వ ర్యాంకు సాధించడంతో బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన హర్షవర్ధన్ ను బొబ్బిలి కోటలో ఆదివారం ఘ నంగా సత్కరించారు. హర్షవర్ధన్ తండ్రి చిన్నం నాయుడు మాజీ సర్పం చ్ కాగా,తల్లి రమణమ్మ అంగన్వాడీ కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఆకుల హర్షవర్ధన్ తల్లిదండ్రుల ను ఎమ్మెల్యే బేబినాయ న అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మామిడివలస గ్రామ పెద్దలు,టీడీపీ నాయకులు పాల్గొన్నా రు..

## మట్టి ప్రతిమలను పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

### మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి



**నెల్లూరు నగరం ఆగస్టు 24**
పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, వినాయక చవితి పర్వదినాన్ని కాలుష్య రహిత వినాయక ప్రతిమలతో జరుపుకోవాలని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని స్థానిక పప్పుల వీధినందుగల పాండురంగ అన్నదాన సమాజంలో కొండ ప్రవీణ్ శంకర్ చారిటబుల్ ట్రస్ట్, మాజీ నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ మిత్రమండలి సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసే కార్యక్రమానికి వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫలాలు శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27న జరుపుకోనున్న వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కోరారు. కొండా ప్రవీణ్ శంకర్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ముక్కాల ద్వారకానాథ్ మిత్రమండలి సంయుక్తంగా పెద్ద ఎత్తున మహిళలకు మట్టి వినాయకుని ప్రతిమలను అలాగే పసుపు కుంకుమలతో కూడిన చీరలను అందించడం అభినందనీయమన్నారు. ఆ గణేశుని ఆశీస్సులు నెల్లూరు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు అధ్యక్షులు శ్రీధర్, మెడికల్ అధ్యక్షుడు ప్రదీప్, కన్యకా పరమేశ్వరి మాజీ ఛైర్మన్ శ్రీరామ్ సురేష్ గారు, జ్యోతి ప్రసాద్, సుధాకర్, ఐతా భాస్కర్, వీర, తులసి శ్రీకళ, గంగిశెట్టి రాధా, 6వ వార్డు విజయలక్ష్మి, వీర, లయన్స్ క్లబ్ సభ్యులు, 6వ వార్డు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు



## పర్యావరణహిత మట్టి గణపతులనే పూజిద్దాం...

## డీఎస్పీ జి. భవ్యరెడ్డి




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**
పర్యావరణహిత మట్టి గణపతులనే పూజిద్దామని బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యరెడ్డి పిలుపునిచ్చారు. బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు వారణాశి.శ్రీహరి,కార్యదర్శి కె.వి. శివకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టి గణప తి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆరిగంగ య్య పురపాలక కాంప్లె క్స్ ఆవరణలో బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యరెడ్డి ప్రా రంభించారు. అనంతరం డీఎస్పీ జి భవ్యరెడ్డి మ రియు పువ్వుల శ్రీనివా సరావు, సుంకరి సాయి రమేష్ చేతులు మీదుగా 1000 మట్టి వినాయక గణపతి విగ్రహాలను బొబ్బిలి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు అందజే శారు. గణపతి విగ్రహాలను బొబ్బిలి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు అందజే శారుఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు వైస్ ప్రెసిడెంట్ కె.నాగ రాజు,ఎగ్జిక్యూటివ్ సెక్ర టరీ కె.రామకృష్ణ,ఆర్ టి ఎన్ జి. శ్రీధర్, కింతలి కుమారస్వామి,మరడ శ్రీనివాసరావు తదితరు లు పాల్గొన్నారు...

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in